క్లుప్తంగా

విద్యా సంస్థల అభివృద్ధిలో పాలుపంచుకోవాలి



గుంటూరు ఎడ్యుకేషన్: విద్యా సంస్థల అభివృద్ధిలో పూర్వ విద్యార్థుల పాత్ర కీలకం కావాలని ప్రముఖ సీఏ వడ్లమాని రవి పేర్కొన్నారు. పట్టాభిపురంలోని టీజేపీఎస్ కళాశాలలో శుక్రవారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రవి మాట్లాడుతూ పూర్వ విద్యార్థులుగా కళాశాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా 1971 నుంచి ఇప్పటి వరకు చదివిన పలువురు పూర్వ విద్యార్థులు, నాటి మధుర జ్ఞాపకాలను మననం చేసుకుని, ఆత్మీయంగా మాట్లాడుకున్నారు. అప్పటి గురువుల్ని సత్కరించుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల కమిటీ అధ్యక్షుడు పోలిశెట్టి జ్ఞాన దేవ్, కార్యదర్శి సీహెచ్. అధిపతిరావు, కోశాధికారి కాలంగి శ్రీనివాసరావు, కళాశాల కరస్పాండెంట్ కె.వి.బ్రహ్మం, డిగ్రీ, పీజీ ప్రిన్సిపాల్స్ ఏ.బి.పి.మనోహర్, డాక్టర్ యస్. అనితా దేవి, విశ్రాంత ప్రిన్సిపాల్ డి.ఆర్. సుబ్రహ్మణ్యం, విశ్రాంత అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అలరించిన గాత్ర కచేరీ



పాత గుంటూరు: లక్ష్మీపురం శ్రీ త్యాగరాజ సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ త్యాగరాజ స్వామి 177వ ఆరాధన మహోత్సవాలలో భాగంగా శుక్రవారం సంస్థ కార్యదర్శి వల్లూరి కృష్ణ కిషోర్ ఆధ్వర్యంలో ఔత్సాహిక కళాకారుల గాత్ర, వాయిద్య లఘు కచేరీలు ఆహూతుల్ని అలరించాయి. సాయంత్రం గాత్ర సంగీత సభలో బెంగళూరు సోదరులు విద్వాన్ ఎం.బి.హరిహరన్, ఎస్.అశోక్ త్యాగరాజ కీర్తనలను శ్రావ్యంగా ఆలపించారు. అనంతరం సంస్థ సభ్యులు కళాకారుల్ని సత్కరించారు.

నగరపాలక సంస్థ అదనపు కమిషనర్‌గా రామలింగేశ్వర్

నెహ్రూనగర్: నగరపాలక సంస్థ అదనపు కమిషనర్‌గా పి.వి.రామలింగేశ్వర్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం అదనపు కమిషనర్‌గా పనిచేస్తున్న కె. లక్ష్మీ శివజ్యోతి మాతృ శాఖ రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌కు బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో కర్నూల్ నగరపాలక సంస్థలో అదనపు కమిషనర్‌గా పనిచేస్తున్న రామలింగేశ్వర్‌ను గుంటూరు అదనపు కమిషనర్‌గా బదిలీపై వచ్చారు. డెప్యూటీ కమిషనర్‌గా డి. వెంకట లక్ష్మి నియమితులయ్యారు. ప్రస్తుతం డెప్యూటీ కమిషనర్‌గా పనిచేస్తున్న బి. శ్రీనివాసరావు సీడీఎంఏ కార్యాలయంలో అసిస్టెంట్ డెరైక్టర్‌గా బదిలీ చేశారు. ఆయన స్థానంలో విజయవాడలో డెప్యూటీ కమిషనర్‌గా పనిచేస్తున్న విజయలక్ష్మిని గుంటూరుకు ప్రభుత్వం బదిలీ చేసింది.

రేపు ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

గుంటూరు మెడికల్: అరండల్‌పేట 11వ లైనులోని ఆర్య సమాజంలో ఆదివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ దేశీయ వైద్య సంఘం గుంటూరు శాఖ అధ్యక్షుడు డాక్టర్ ఎన్.శ్రీనివాసరావు తెలిపారు. ఉచితంగా పరీక్షలు చేసి మందులు కూడా అందిస్తారని పేర్కొన్నారు. ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

కొనసాగుతున్న బీజేపీ విజయ సంకల్ప యాత్ర

గుంటూరు మెడికల్: బీజేపీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ వల్లూరు జయప్రకాష్ నారాయణ ఆధ్వర్యంలో బీజేపీ విజయసంకల్పయాత్ర శుక్రవారం స్థానిక చంద్రమౌళీనగర్‌లోని బీజేపీ కార్యాలయం వద్ద ప్రారంభమైంది. లక్ష్మీపురం, అశోక్ నగర్, పండరీపురం, కోబాల్ట్ పేట, అంకమ్మ నగర్ మీదుగా ఏటీ అగ్రహారంలో ముగిసింది. ముఖ్య అతిథులుగా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రొంగల గోపీ శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యాలయ ఇన్‌చార్జి మకుటం శివ పాల్గొన్నారు. తొలుత గణతంత్ర దినోత్సవ సందర్భంగా జయప్రకాష్ నారాయణ చంద్రమౌళీ నగర్‌లోని కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ జిల్లాకు ఇచ్చిన నిధులు, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు యాత్రలో వివరిస్తున్నామని తెలిపారు. పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని పేర్కొన్నారు. ప్రజల సమస్యల్ని పరిష్కరించడమే పరమావధిగా పనిచేసి ఎన్నికలలో ముందుకెళ్తామని తెలిపారు. కార్యక్రమంలో ఈదర శ్రీనివాసరెడ్డి, పాలపాటి రవికుమార్, ఆవుల నాగేంద్ర, ఏడుకొండల గౌడ్, వెంకటేష్, నరసింహారావు, ఏలూరి లక్ష్మి, నాగమల్లేశ్వరి యాదవ్, సరోజిని, లంకా రవిశంకర్, సురేష్ పాల్గొన్నారు.

ఘనమైనది గణతంత్రం-జగనన్నది జనమంత్రం

శాసనమండలి విప్ లేళ్ల అప్పిరెడ్డి

పట్నంబజారు: మహోన్నతమైన ప్రజాస్వామ్యం.. మహోజ్వలమైన చరిత్రతో పాటు ప్రపంచంలోనే ఎంతో ఘనమైనది మన గణతంత్రమని శాసనమండలి విప్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి చెప్పారు. వైఎస్సార్ సీపీ నేత అశోక్ ఆధ్వర్యంలో శుక్రవారం అంకమ్మనగర్‌లో గణతంత్ర వేడుకల్లో భాగంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విప్ అప్పిరెడ్డి మాట్లాడుతూ భిన్న జాతులు, విభిన్న మతాల మేలు కలయిక అయిన మన భారతీయులందరికీ సమష్టిగా స్వేచ్ఛ, సమానత్వం, హక్కులు ప్రసాదించింది మన రాజ్యాంగమని తెలిపారు. భారతీయులందరి ఉమ్మడి పవిత్ర గ్రంథమైన రాజ్యాంగాన్ని రచించిన మహానుభావులు చిరస్మరణీయులని కొనియాడారు. స్వతంత్ర భారతావనిని ప్రతి ఒక్క భారతీయుడు గర్వపడే రీతిలో గణతంత్ర రాజ్యంగా మార్చింది అంబేద్కర్ రాజ్యాంగమని కొనియాడారు. కుల మతాలకు అతీతంగా దేశ ప్రజలకు హక్కులను కల్పించిన భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రిపబ్లిక్ డే మనందరికీ ఎంతో ముఖ్యమైన రోజు అని వివరించారు. అంతటి విశిష్టమైన ఆ రాజ్యాంగానికి లోబడి, దాన్ని పరిరక్షించడమే కాకుండా.. ఆ పవిత్ర గ్రంథ రూపకర్తలను అనుక్షణం స్మరించుకుంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం రాష్ట్రంలో సామాజిక సాధికారత దిశగా ఇప్పటికే ముందడుగు వేసినట్లు చెప్పారు. అందులో భాగంగానే విజయవాడలో అంబేద్కర్ స్మృతి వనంతో పాటు ప్రపంచంలోనే అతి పెద్దదైన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని సీఎం జగన్ ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ అడకా పద్మావతి, పార్టీ నేతలు పాల్గొన్నారు.

లౌకికవాదమే భారతదేశపు గొప్పతనం

గుంటూరు ఎడ్యుకేషన్: లౌకికవాదమే భారతదేశపు గొప్పతనమని ఎమ్మెల్సీ కె.ఎస్. లక్ష్మణరావు పేర్కొన్నారు. సాంబశివపేటలోని ఏసీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన గణతంత్ర దినోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా రాజ్యాంగ విశిష్టత, అందులో అంబేద్కర్ పొందుపరిచిన వివిధ అంశాల్ని వివరించారు. రాజ్యాంగ పీఠిక ముఖ్య ఉద్దేశాన్ని తెలిపారు. కళాశాల కరస్పాండెంట్ కె.ఎఫ్. పరదేశిబాబు మాట్లాడుతూ రాజ్యాంగంలో వివిధ వర్గాల ప్రజలకు కల్పించిన భద్రత, అభివృద్ధి గురించి పొందుపర్చిన విషయాలను వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.మోజస్ మాట్లాడుతూ విద్యార్థులు వివిధ రంగాల్లో స్థిరపడి రాజ్యాంగానికి అనుగుణంగా దేశాభివృద్ధిలో పాలుపంచుకోవాలని తెలిపారు. భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కాలేజీ బోర్డు చైర్మన్ డాక్టర్ ఎం.ఎస్. శ్రీధర్, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.కసుమకుమారి, జి.ఏ.శాలిని, డాక్టర్ జి.ఏ. ప్రీతం ప్రకాష్, డాక్టర్ కె.జోసెఫ్, డాక్టర్ ఎన్.జె.సాల్మన్ బాబు, డాక్టర్ ఎం.రత్నరాజు ఎన్‌సీసీ అధికారి కె.రవి, 25వ బెటాలియన్ కేర్ టేకర్ ఎల్.సాగర్, ఎస్‌ఐగా ఎంపికైన కళాశాల పూర్వ విద్యార్థి డాక్టర్ రాజమోహన్, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు దేశభక్తితో ఎదగాలి

గుంటూరు ఎడ్యుకేషన్: విద్యార్థులు దేశభక్తితో పాటు సామాజిక బాధ్యతను గుర్తెరిగి నడుచుకోవాలని భారత ఆర్మీ విశ్రాంత బ్రిగేడియర్ సి.ఎస్. శ్రీరాములు పేర్కొన్నారు. అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో శుక్రవారం జరిగిన గణతంత్ర దినోత్సంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫార్మసీ విద్యార్థులకు ఆర్మీ, వైమానిక రంగాల్లో గల ఉపాధి అవకాశాలు, అర్హతలు, ఇతర సదుపాయాల్ని వివరించారు. కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో దేశంలోని యువతకు అనేక ఉపాధి అవకాశాల్ని కల్పించేందుకు వికసిత భారత్, ఆత్మ నిర్భర భారత్ వంటి కార్యక్రమాల్ని ప్రారంభిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి. నాగభూషణం, వైస్ ప్రిన్సిపాల్ కె.రవి కుమార్, ఎన్‌సీసీ అధికారి సీహెచ్. అజిత్‌బాబు, ఫార్మా డీ డైరెక్టర్ పి.సీతారామయ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

త్యాగధనుల పోరాట ఫలితమే స్వాతంత్య్రం

గుంటూరు ఎడ్యుకేషన్: ఎందరో త్యాగధనుల పోరాట ఫలితమే స్వాతంత్య్రమని, వారి స్ఫూర్తిని ప్రతి ఒక్క విద్యార్థి ఆదర్శంగా తీసుకుని ఉన్నత లక్ష్యసాధన దిశగా కృషి చేయాలని భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ సూచించారు. చంద్రమౌళీనగర్‌లోని భాష్యం మెయిన్ క్యాంపస్‌లో శుక్రవారం జరిగిన గణతంత్ర దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఏ స్థాయికి ఎదిగినా, మూలాల్ని మరువకూడదని తెలిపారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులను, జన్మభూమిని, విద్యాబుద్ధులు నేర్పిన గురువుల పట్ల కృతజ్ఞతతో వ్యవహరించాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా స్వాతంత్య్ర సమరయోధుల వేషధారణలో విద్యార్థినీ, విద్యార్థులు కనువిందు చేశారు. భాష్యం అన్ని శాఖల్లో గణతంత్ర వేడుకలు అట్టహాసంగా జరిగాయి. కార్యక్రమంలో బీఎస్ఎన్ఎల్ మాజీ ఉద్యోగి చారి, జెడ్‌ఈవోలు, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహనీయుల త్యాగాలను మరువరాదు

గుంటూరు ఎడ్యుకేషన్: మహనీయుల త్యాగాలను మరువరాదని ఉర్దూ డీఐ షేక్ ఎండీ ఖాసిం పేర్కొన్నారు. చౌత్రా సెంటర్లోని ఉర్దూ డీఐ కార్యాలయంలో శుక్రవారం జాతీయ జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ జాతి నాయకుల ఆశయాలకు అనుగుణంగా నడుచుకున్నప్పుడే మన రాజ్యాంగపు ఔన్నత్యం తెలుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

-సంగడిగుంటలోని చలమయ్య డిగ్రీ కళాశాలలో బాపూజీ కమిటీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు సాధు శివశంకర్ జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో కమిటీ కార్యదర్శి కర్పూరపు రామకృష్ణప్రభు, ఉపాధ్యక్షుడు పచ్చిపులుసు రాఘవరావు, ప్రిన్సిపాల్ మహంకాళి శ్రీనివాసరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహనీయుల బాటలో నడవాలి

గుంటూరు ఎడ్యుకేషన్: స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలతో దేశానికి బానిస సంకెళ్ల నుంచి విముక్తి కల్పించిన మహనీయుల బాటలో నడవాలని మాజీ మంత్రి టీజీ వెంకటేష్ విద్యార్థులకు సూచించారు. పట్టాభిపురంలోని టీజేపీఎస్ కళాశాలలో శుక్రవారం జరిగిన గణతంత్ర దినోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ కె.వి. బ్రహ్మం, డిగ్రీ, పీజీ ప్రిన్సిపాల్స్ ఏబీపీ మనోహర్, ఎస్. అనితాదేవి, కోశాధికారి వి. కృష్ణానంద్, ఎన్‌సీసీ అధికారి పి.కుమార్ రాజా, ఎన్ఎస్ఎస్ అధికారి జేవీ సుధీర్‌కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

-జేకేసీ కళాశాలరోడ్డులోని ఆర్వీఆర్ బీఈడీ కళాశాలలో కరస్పాండెంట్ గద్దె మంగయ్య జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మోటూరి రవికుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వాతంత్య్ర సమరయోధుల త్యాగాలు నిత్య స్మరణీయం

గుంటూరు ఎడ్యుకేషన్: దేశ స్వాతంత్య్రం కోసం ప్రాణాల్ని అర్పించిన సమరయోధుల త్యాగాల్ని స్మరించుకోవాలని లెఫ్టినెంట్ కల్నల్ వి. పున్నారావు పేర్కొన్నారు. లక్ష్మీపురం మెయిన్‌రోడ్డులోని శ్రీపాటిబండ్ల సీతారామయ్య సీబీఎస్ఈ పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన గణతంత్ర దినోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పున్నారావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ముందుగా ప్రముఖ స్వాతంత్య్ర సమరయోధుడు పాటిబండ్ల సీతారామయ్య విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్య్రం, గణతంత్రం రెండు ఎంతో ముఖ్యమైనవని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్రీడాపోటీలను నిర్వహించి, విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. విద్యార్థులు తైక్వాండో, కర్రసాము, యోగా, పిరమిడ్ ఆకృతి ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. మార్చ్‌ఫాస్ట్ చేశారు. కార్యక్రమంలో కళాశాల కమిటీ అధ్యక్షుడు డాక్టర్ యలమంచిలి శివాజీ, ఉపాధ్యక్షుడు డాక్టర్ సూర్యదేవర హనుమంతరావు, కరస్పాండెంట్ పాటిబండ్ల విష్ణువర్ధన్, రైతునేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు యడ్లపల్లి వెంకటేశ్వరరావు, పాలకవర్గ సభ్యులు గింజుపల్లి వరప్రసాదరావు, మదమంచి రవీంద్ర, బొల్లేపల్లి శ్రీనివాసరావు, పాటిబండ్ల నరేంద్రనాథ్, కొమ్మినేని ప్రసాదరావు, రామినేని సురేంద్రబాబు, అకడమిక్ డైరెక్టర్ లేళ్ల కృష్ణవేణి, ప్రిన్సిపాల్ జంపని పద్మజ, ప్రైమరీ ప్రిన్సిపాల్ కర్లపూడి స్వాతి, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

మురిసిన మువ్వన్నెల జెండా

కొరిటెపాడు(గుంటూరు): నగరంలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం పలుచోట్ల జాతీయ పతాకాన్ని ఎగురవేసి, జెండా వందనం చేశారు.

➡ జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో జాతీయ పతాకాన్ని బ్యాంక్ చైర్మన్ లాలుపురం రాము ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేయాలని ఉద్యోగులు, సిబ్బందికి పిలుపునిచ్చారు. అంబేడ్కర్ చూపిన బాటలో పయనిస్తూ దేశ ప్రగతికి పాటుపడాలని తెలిపారు. కార్యక్రమంలో బ్యాంక్ సీఈవో టి.కృష్ణవేణి, జయలక్ష్మి, ఫణి, బాలాజీ పాల్గొన్నారు.

➡ గుంటూరు మార్కెట్ యార్డు ఆవరణలో చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ముందుగా మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యార్డు ఇన్‌చార్జి ఉన్నత శ్రేణి కార్యదర్శి కాకుమాను శ్రీనివాసరావు, యార్డు వైస్ చైర్మన్ షేక్ మాబు సుభాని, మిర్చి దిగుమతి సంఘం అధ్యక్షుడు లేళ్ల పెద అప్పిరెడ్డి, నాయకులు కుర్రి సాంబిరెడ్డి, అధికారులు శివారెడ్డి, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

➡ గుంటూరు జిల్లా కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ(జీడీసీఎంఎస్) ఆవరణలో జీడీసీఎంఎస్ చైర్‌పర్సన్ యార్లగడ్డ భాగ్యలక్ష్మి మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమర వీరుల త్యాగాలు మరువరాదని తెలిపారు. కార్యక్రమంలో జీడీసీఎంఎస్ జిల్లా బిజినెస్ మేనేజర్ డి.హరిగోపాలం, కార్యాలయం మేనేజర్ కె.శ్రీనివాసరావు, నిజాంపట్నం మండలం రైతు సలహా మండలి చైర్మన్ వై.మదన్‌మోహన్ పాల్గొన్నారు.

➡ స్థానిక కొరిటెపాడు మెయిన్ రోడ్‌లోని ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ ఆవరణలో 75వ గణతంత్ర వేడుకలు నిర్వహించారు. బ్యాంక్ డైరెక్టర్ బి.వెంకట రమణారావు, జోనల్ మేనేజర్ సుబ్రమణ్యం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ కోట బుల్లికుమార్, డైరెక్టర్లు, ఏడు బ్రాంచీల మేనేజర్లు, అధికారులు, సిబ్బంది, పలువురు ఖాతాదారులు పాల్గొన్నారు.

➡ జిల్లా వ్యవసాయశాఖ కార్యాలయం ఆవరణలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి నున్నా వెంకటేశ్వర్లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారులు గౌతంప్రసన్న, సునీల్‌కుమార్ పాల్గొన్నారు.

➡ గుంటూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్‌లో ఆ బ్యాంక్ చైర్మన్ బోనబోయిన శ్రీనివాస్‌యాదవ్ పతాకాన్ని ఆవిష్కరించారు. బ్యాంక్ డైరెక్టర్లు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



జెండాను ఆవిష్కరించి మాట్లాడుతున్న విప్ అప్పిరెడ్డి



ఎమ్మెల్సీ లక్ష్మణరావును సత్కరిస్తున్న పరదేశీబాబు, మోజెస్



హిందూ ఫార్మసీ కళాశాలలో ఆర్మీ విశ్రాంత బ్రిగేడియర్ శ్రీరాములను సత్కరిస్తున్న జూపూడి రంగరాజు



జాతి నాయకుల వేషధారణలో భాష్యం విద్యార్థులు



జెండాకు వందనం చేస్తున్న ఉర్దూ డీఐ ఖాసిం, ఉపాధ్యాయులు



జెండా వందనం చేస్తున్న జీడీసీ బ్యాంక్ చైర్మన్ లాలుపురం రాము

గొప్ప రాజ్యాంగం భారత దేశపు ఘనత

గుంటూరు ఎడ్యుకేషన్: ప్రపంచంలోనే అతి గొప్ప రాజ్యాంగం మన దేశపు ఘనత అని జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. అరండల్‌పేటలోని జిల్లా కేంద్ర గ్రంథాలయ ప్రాంగణంలో శుక్రవారం ఆమె జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. గ్రంథాలయానికి వచ్చే పాఠకులకు విలువైన సేవలు అందించాలని ఉద్యోగులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కందుల ఝాన్సీరాణి, పెదకాకాని శాఖ గ్రంథ పాలకుడు వేముల విజయకుమార్ జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రశంసాపత్రాలు అందుకున్న సందర్భంగా వారిని అభినందించారు. కార్యక్రమంలో ఉద్యోగులు, పాఠకులు పాల్గొన్నారు.



జాతీయ పతాకానికి వందనం చేస్తున్న జేసీ రాజకుమారి



చలమయ్య కళాశాలలో బాపూజీ కమిటీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ



జాతీయ జెండాకు వందనం చేస్తున్న మాజీ మంత్రి టీజీ వెంకటేష్



పాటిబండ్ల సీతారామయ్య విగ్రహానికి నివాళులర్పించిన పున్నారావు, శివాజీ, విష్ణువర్ధన్ తదితరులు

మానసిక వ్యాధుల విభాగంలో సెమినార్ హాలు ప్రారంభం

గుంటూరు మెడికల్: జీజీహెచ్‌లో మానసిక వైద్యులు అందిస్తున్న సేవలు వెలకట్టలేమని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్ కుమార్ ప్రశంసించారు. నాట్కో ట్రస్టు ఆధ్వర్యంలో రూ. 6 లక్షలతో నిర్మించిన మానసిక చికిత్స వ్యాధుల సెమినార్ హాలును శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ మానసికంగా ఇబ్బందులు పడుతున్న వారి సంఖ్య సమాజంలో 30 నుంచి 40 శాతానికి పైగా ఉందని, వారి కోసం పోస్టులను ప్రభుత్వం పెంచుతోందని తెలిపారు. పీజీ వైద్య విద్యార్థుల కోసం విభాగం హెచ్‌వోడి డాక్టర్ ఉమాజ్యోతి, డాక్టర్ వడ్డాది వెంకట కిరణ్ నాట్కో ట్రస్టుతో సంప్రదింపులు చేసి నూతన సెమినార్ హాలును నిర్మించారని తెలిపారు. ఆసుపత్రి అభివృద్ధి కోసం నాట్కో ట్రస్టు అందిస్తున్న సేవలు మరువలేమని పేర్కొన్నారు. మానసిక రోగులకు చికిత్స నిమిత్తం ముఖ్య పాత్ర పోషించే ఈసీటీ పరికరం కోసం గదిని కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. డాక్టర్ మాధురి ప్రియ రోగుల సహాయకుల కోసం స్టూల్స్‌ను అందజేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మానసిక వైద్య విభాగం హెచ్‌వోడి డాక్టర్ నీలి ఉమాజ్యోతి, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వడ్డాది వెంకట కిరణ్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ సాయికిరణ్, డాక్టర్ సాయికృష్ణ, నాట్కో వైస్ చైర్మన్ నన్నపనేని సదాశివరావు, సమన్వయకర్త యడ్లపాటి అశోక్ కుమార్, ఆర్ఎంవో డాక్టర్ వెంకటసతీష్ కుమార్ పాల్గొన్నారు.

దేశ రక్షణలో రాజీలేని ధోరణిలో భారత సైన్యం



మాజీ సైనికుడు సయ్యద్ సాధిక్‌ను సత్కరిస్తున్న ప్రిన్సిపాల్ ప్రసాద్, ఎన్‌సీసీ అధికారులు

గుంటూరు ఎడ్యుకేషన్: దేశ రక్షణ, భద్రతలో భారత సైన్యం రాజీలేని ధోరణి అవలంబిస్తుందని మాజీ సైనికుడు సయ్యద్ సాధిక్ పేర్కొన్నారు. మార్కెట్ సెంటర్లోని హిందూ కళాశాలలో శుక్రవారం గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గతంలో పార్లమెంటుపై ఉగ్రవాదుల దాడికి ప్రతి చర్యగా భారత సైన్యం చేసిన ''ఆపరేషన్ పార్లమెంట్'' లో భాగస్వామ్యం వహించి, రెండు చేతుల్ని కోల్పోయిన సయ్యద్ సాధిక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ రక్షణకు సైన్యం చేపడుతున్న చర్యలు, గొప్పతనాన్ని వివరించారు. విద్యార్థులకు సైనిక రంగంలో గల అవకాశాలను తెలియజేశారు. ఈసందర్భంగా సయ్యద్ సాధిక్‌ను కళాశాల యాజమాన్యం సత్కరించింది. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పీఎం ప్రసాద్, కళాశాల ఎన్‌సీసీ అధికారులు జె. వెంకటేశ్వరరావు, డాక్టర్ ఏ.మంజుశ్రీ, డాక్టర్ సీహెచ్ నవీన్‌కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరపాల్గొన్నారు.

అవగాహన సంస్థ కార్యాలయంలో వేడుకలు

లక్ష్మీపురం: భారత దేశాన్ని సమైక్యంగా ముందుకు తీసుకెళ్లేందుకు భారత రాజ్యాంగం దోహదపడుతోందని విశ్రాంత ప్రిన్సిపాల్ ముప్పాళ్ల ప్రసాదరావు అన్నారు. అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యాలయ ప్రాంగణంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్య్ర సమరయోధుల జీవిత చరిత్రను వక్తలు వివరించారు. త్యాగధనుల అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని కోరారు. కార్యక్రమంలో సాహితీవేత్త ఎ.నారాయణ, ఉపాధ్యాయుడు లక్ష్మారెడ్డి, రాజశేఖర్, సాయిబాబ, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.